126059101

పరోపకారాయ ఫలంతి వృక్షాః పరోపకారాయ వహంతి నద్యః
పరోపకారాయ దుహంతి గావః పరోపకారార్థ మిదం శరీరమ్.

ప్రేమ స్వరూపులారా!

పరోపకారార్థ నిమిత్తమై వృక్షములు జగత్తునకు ఫలములం
దించు చున్నవి. తమ ఫలములను వృక్షములు తాము భుజించవు. ఈ వృక్షము
లను యింత పవిత్రమైన భావము ఆవిర్భవిస్తున్నది. పరోపకారార్థమై నదులు ప్రవ
హించు చున్నవి. తమ జలమును తామ త్రాలవు. తమ జలము నంతయు జగ
త్తున కందించి పరోపకారార్థమై ప్రవహించు చున్నది. పరోపకారార్థ నిమిత్తమై
పశువులు క్షీరమును మానవుల కందించు చున్నవి. తమ పాలను తాము త్రాగవు
కాని మానవుడు పరోపకారార్థ మిదం శరీరమ్ ఈ శరీరమును ధరించినది పరో
పకార నిమిత్తమనే సత్యాన్ని విస్మరించి స్వార్థము స్వప్రయోజనము అనే సంకుచిత
మైన మార్గమును అవలంబిస్తున్నాడు. ఈనాటి మానవునకు వృక్షముల కున్న త్యా
గము గాని, పశువుల కున్న త్యాగము గాని, నదుల కున్న త్యాగము గాని వేయింట ఒక
భాగమైనా కూడను మానవుని యందు లేకుండా పోవుచున్నది. తెల్లవారి లేచినది
మొదలు రాత్రి పరుండు నంత వరకు స్వార్థము స్వార్థము. ఈనాడు దేశము యిన్ని
విధములైన అవస్థలను గురికావటానికి కారణము ఏమిటి? స్వార్థము స్వప్రయోజన
మే! స్వార్థము అవసరమే. స్వప్రయోజనము కూడను అవసరమే. కాని నత్రేయా
నియమం వినా. కొంత హద్దులో వుండాలి యీ స్వార్థము కూడ. దివ్యత్వమైన మా
నవుని యందు యీ మాత్రము గోచరించటం లేదు. మానవుడు మానవుడుగా కూడను
జీవించటానికి ప్రయత్నించటం లేదు. మానవుడు మానవుడుగా జీవిస్తే యిదే నిజ
మైన మానవత్వము.

ఎద్ది కలదను చుంటిరో అద్ది లేదు
ఎద్ది లేదను చుంటిరో అద్ది కలదు
ఉన్న దాకటె దైవంబు ఎన్నిచికిని
లేని దయ్యేను యీ జగత్తు కానరయ్య

జగత్తంతయు దైవత్వము తో యిమిడి వున్నటు వంటిది. జగత్తు ప్రత్యేకముగా లేదు.
విశ్వం విష్ణుమయం జగత్. సర్వం ఖల్విదం బ్రహ్మ. ఈశావాస్య మిదం సర్వమ్.

జగత్తు వేరు చైతన్యము వేరు కాదు. ఇట్టి ఏకత్వమును గురించే ప్రశ్నోపనిషత్తు చక్కగా ప్రబోధలు సలుపుతూ వచ్చింది.

ప్రతి పదార్థమునకు ఒక పరార్థమనేది వుంటున్నది. పరార్థము ఆధారము లేక పదార్థము గోచరము కాదు. ప్రాణము లేని ప్రాణికి అస్తిత్వము శూన్యము. అదే విధముగనే పరార్థము లేని పదార్థము నిరుపయోగము. పరార్థము మూలము. పదార్థము స్థూలము. పరార్థము ఆధారము. పదార్థము ఆధేయము. భౌతిక దృష్టితో దీనిని పరికించినప్పుడు ఇవి రెండు పరస్పర విరుద్ధముగా గోచరిస్తూ వుంటాయి. కాని తత్వ దృష్టిలో చూచినప్పుడు ఈ ప్రాణము లేని ప్రాణిగాని, ఆధారము లేని ఆధేయముగాని జడము లేని చైతన్యముగాని, చైతన్యము లేని జడముగాని జగత్తులో కానరావు. ప్రాణము వల్లనే ప్రాణి ప్రకటిస్తూ వుంటున్నది. ప్రాణి యందు కూడను ప్రాణము వుంటున్నది. దీనినే వైదిక విజ్ఞానమునందు, ఆధునిక విజ్ఞానమునందు matter and energy. రెండింటిని సమన్వయము గావిస్తూ వచ్చింది. శివశక్తి యొక్క రస స్వభావము అనేది కూడను ఏకత్వమైన దివ్యత్వముతో కూడినదనే సత్యాన్ని యీ ప్రశ్నోపనిషత్తు వివరిస్తూ వచ్చింది. కనుక వైజ్ఞానికమునకు గాని, తత్వశాస్త్రమునకు గాని ఏమాత్రము కూడను భిన్న భేదములు కనుపించవు. కేవలము భౌతిక విజ్ఞానము పదార్థములో కూడినట్లుగా మనము భావిస్తున్నాము. తత్వశాస్త్రమనేది పరార్థముతో చేరినట్లుగా భావిస్తున్నాము. పరార్థ పదార్థములు రెండు కూడను అవినాభావ సంబంధములు, అన్యోన్య ఆశ్రయములు. ఇట్టి ఏకత్వమును ప్రకటించేటి ఉపనిషత్తుల యొక్క ప్రభావము. కాని దురదృష్టవశాత్తు ఈనాడు ఉపనిషత్తులన్ని కూడను పరార్థమును ప్రబోధించునవే గాని పదార్థమునకు సంబంధము లేదని భావిస్తున్నారు. ఆధ్యాత్మికమనగా కేవలము భౌతికమైన ప్రపంచముతో సంబంధము లేదని యీ భ్రమిస్తున్నారు. భౌతికమునకు, ఆధ్యాత్మికమునకు ఎట్టి సంబంధము లేదని విశ్వసిస్తూ వున్నారు. ఇది చాలా పొరపాటు. ఒకటి ఆధారము. రెండవది ఆధేయము. ఒకటి ప్రాణము రెండవది ప్రాణి. ఈ రెండింటి చైతన్యము యొక్క సమన్వయమే నిజమైన జగత్తు. ఆ జగత్తును మనము విస్మరించి, దివ్యత్వమును విశ్వసించటము యిది కేవలము ఒక సంకుచితమైన భావమే. జగత్తునకు దివ్యమైన శక్తికి సన్నిహిత సంబంధమున్నదనే విశ్వాసాన్ని మనము అభివృద్ధి గావించుకోవాలి. ఈ జగత్తు యేర్పడిన మనవుడు యీ ఒక్క విషయాన్ని అర్థము చేసుకోలేము. జగత్‌లో వుండిన ఏ సత్యాన్ని మనము గుర్తించలేము. ఏది సత్యము, ఏది మిథ్యా అని మనము భావిస్తున్నామో యీ రెండింటికి జగత్తే మూలకారణము. జగత్తును వదలి మనము ఏ ఒక్క

విజయాన్ని సాధిస్తున్నామంటే ఇది కేవలము అసిద్ధము. జగత్తును ఆధారము చేసుకొని దివ్యత్వమును అనుభవించుటకు ప్రయత్నించాలి. మానవత్వములో పురిటిన దివ్యత్వాన్ని కొంతవరకు మనము అనుభవించాలంటే మానవత్వాన్ని కూడను మనము ఆధారము చేసుకోవాలి.

ఒకానొక సమయమున ఆరుమంది విద్యార్థులు వారు మహా జిజ్ఞాసులై తమకు తెలియని సత్యాన్ని గుర్తించవలెనని మానవత్వము వచ్చినందుకు నిజమైన సత్యాన్ని అన్వేషణ చేయుటయే తనయొక్క కర్తవ్యమని, జీవితము యొక్క పరమ రహస్యమును తెలుసుకోవాలని పిప్పలాద మహర్షి దగ్గరకు వచ్చారు. అక్కడకు వచ్చి అతి వినయములో నమస్కరించి 'మహర్షి! జగత్తు ఉత్పత్తికి కారణం ఏమిటి? మన జీవితము యొక్క పరమావధి ఏమిటి? మాకు బోధించి మా సంశయాన్ని తీర్చమని' ప్రార్థించారు. పిప్పలాదుడు చెప్పాడు 'నాయనలారా! ఇటువంటి జిజ్ఞాస మీకు రావటము అదృష్టమే. కాని ప్రతి ఒక్కరికి అధికారము వుండాలి. ఆ అధికారము లేని తత్వములో మేము ఇచ్చే బోధలను మీరు అర్థము చేసుకోలేరు. ప్రతి చిన్న విషయమునకు దానికి తగిన అధికారము వుంటున్నాది. ఒక పేషెంటుకు మందు ఇవ్వాలనుకుంటే డాక్టరు అధికారంలో వుంటుండాలి. ఒక బ్రిడ్జి కట్టాలనుకుంటే ఇంజనీరు యొక్క అధికారము వుండాలి. ఇదేవిధముగనే జగత్తునందు నిత్య జీవితములో అనుభవించే ప్రతి విషయమునకు ఒక అధికారము వుంటు ఉండాలి. పాత్రను పురస్కరించుకొనియే పదార్థము ఆధారముగా వుంటాది. మీ వాంఛలు ఉత్తమమైనవే. కాని కొంత కాలము ఆగుకొని చక్కగా విచారణ సల్పి నిత్యానిత్య విషయ పరిశీలన సల్పి తద్వారా దాని అర్థము చేసుకోనుటకు ప్రయత్నించండి. తొందరపాటు మంచిది కాదు. ఈ తొందరపాటు చేతనే మనము తెలుసుకోవలసిన పరమసత్యాన్ని దూరము చేసుకుంటున్నాము. ఈ తొందరపాటు వల్ల మనము కాలమును, కాయమును, వర్ణమును వ్యర్థము గావించుకుంటున్నాము. జీవితము రావటమే పరమావధి యొక్క తత్వము. పరమావధిని గుర్తించవలెనన్న తగినంత ఓపికను సాధించాలి. తొందరపాటు చేత మనము అనేక నష్టములను గురైపోతాము. కనుకనే haste makes waste waste makes worry, so do not be in a hurry. పిల్లలారా మీరు తొందరపాటుకు యవమాత్రము ముందంజ వేయకండి. శాంతములో సాధించుటకై కొంతకాలము ఆశ్రమము నందుండి ఆజ్ఞను పాలించి మీరు జీవించండి.' అని పిప్పలాదుడు సమాధానము చెప్పాడు.

126059104

కొంతకాలము జరిగింది. ఒక సంవత్సరము జరిగిన తరువాత కత్యమహర్షి మనుమడైన కదంబి అనే శిష్యుడు వచ్చి స్వామి! కొంతకాలము నేను ఆశ్రమములో జీవిస్తూ వచ్చాను. సంకల్పమనేది దినదినమునకు అధికమవుతున్నది. ఈ సందేహము నాకు తీర్చి మనశ్శాంతిని చేకూర్చుమని ప్రార్థించాడు. ఈ సృష్టికి మూలకారకుడు ఎవరు? ఇన్ని జీవులు సృష్టించేవాడు ఎవరు? అని ప్రశ్నించగనే పిప్పిలాదుడు చిరునవ్వు నవ్వి 'నాయనా! ఇది ప్రజాపతియొక్క వుత్పత్తి' అన్నాడు దీనితో ఆ కదంబికి మనస్సు విరిగింది. ఇంతకాలము నేను సేవ చేసినందుకు ఇదియా సమాధానము. ప్రజలను సృష్టించినవాడు ప్రజాపతి అంటున్నాము. ఈ ప్రజాపతి ఎవరు? అన్నమే ప్రజాపతి. అన్నాడు. ఈ అన్నము ద్వారానే మానవత్వము ప్రాప్తిస్తున్నది అన్నాడు. ఈ అన్నమునకు మూలకారణము ఏమిటి? వరుణుడు. వరుణుని వలననే పంటలు పండుతున్నాయి. ఈ పంటల వల్లనే మనము ధాన్యము లభ్యమవుతున్నది. నాయనా! మొట్టమొదట మన ప్రవర్తన అత్యవసరమైనది. ఎట్టి మంటనో అట్టి పొగ. ఎట్టి పొగనో అట్టి మేఘము. ఎట్టి మేఘమో అట్టి వర్షము. ఎట్టి వర్షమో అట్టి పంట. ఎట్టి పంటనో అట్టి వంట. ఎట్టి వంటనో అట్టి జీవితము. కనుక మానవ జీవితమునకు ఈ ఆహారమే మూలాధారము. ఆహారము చేతనే మానవత్వము ఈ జగత్తునందు ఆవిర్భవిస్తున్నది. ఇతే దీనికి కూడను ఒక మూలాధారము వుంటుండది. దీనికి ఏమిటి ఆధారము. ఈ విధంగా ప్రశ్నించినప్పుడు సూర్యుడు ప్రాణులు, చంద్రుడు-జడము. ఈ జడ చైతన్యముల యొక్క సమ్మిళిత స్వరూపమే ఈ సృష్టికి మూలకారణము. జగత్తునందు జడ చైతన్యములు రెండు సహజముగనే వుద్భవిస్తాయి. ప్రాణము, ప్రాణి సహజముగనే ఉద్భవిస్తాయి. ఈ రెండింటి సమ్మిళితమైన స్వరూపమే సృష్టికి మూలకారణము సూర్యుని కిరణములు దేదీప్యమానంగా దశదిశలా ప్రాకుతుంటాము. ఈ కిరణములు జఠరాగ్నియందు కూడను ప్రవేశిస్తున్నాయి. ఈ జఠరాగ్నియందు ప్రవేశించి తద్వారా వుత్పత్తికి మూలకారణం అవుతున్నాయి. ఈ జగత్తులో మన్ని మృణ్మయమైన మట్టికి గాని కాష్ఠమయమైన వృక్షమునకు గాని, శిలామయమైన పర్వతమునకు గాని, మాంసమయమైన దేహమునకు గాని సూర్యకిరణములు అత్యవసరము. దీనియందే ప్రాణశక్తి ఇమిడి వుంటున్నది. ఈ ప్రాణశక్తి ద్వారానే జగత్తంతా ఆవిర్భవిస్తూ వుంటున్నాది. ఇట్టి ఆవిర్భవించిన జగత్తును సంరక్షణ గావిస్తూ వుంటున్నాది. కనుక సృష్టి స్థితి లయములకంతా మూలకారణము సూర్యుడే అన్నాడు.

ఈ విధముగైన జవాబులు చెప్పుచూ నాయనా! ఈ కాలమునందలి
విద్యార్థులు తమ యొక్క శక్తిసామర్థ్యములు గుర్తించక, మనోభీష్టములు నెరవే
ర్చుకొనుటకై అనేక ప్రయత్నములు చేస్తూ వుంటారు. కనుకనే విఫలులై నిరా
శకు గురియై నిస్పృహ చేత అలజడులను అభివృద్ధిగావించుకుంటున్నారు. కాని
తన యొక్క శక్తిని తాను గుర్తించుకోటానికి తాను ప్రయత్నం చేయటం లేదు.
ప్రతి మానవుడు మంచి చెడ్డలకు తన తత్వాన్ని తాను చక్కగా గుర్తించటానికి
ప్రయత్నించాలి. ఈ నాటి మానవునకు తన జీవితములో జీవితము యొక్క పర
మావధి యేమిటని ఎవరూ తెలుసుకోటం లేదు. కానీ జీవిత పరమావధి
తెలియ లేదయని విచారము ఎవ్వరికి లేదు. ఏనాటికో కోటికో యీ విచారము
ప్రారంభమవుతుంది. అదియే పరమార్థమునకు ప్రధాన సోపానము. కాని అనేక
మంది జనులు జీవిత పరమార్థమంటే ఏమిటంటే కడుపునిండుకు తిండి, కంటి
నిండుకు నిద్ర, ఒంటినిండుకు బట్ట, ఇంటినిండుకు పిల్లలు. ఇదే జీవిత
పరమావధి అనుకుంటాము. కాదు. కాదు. ఈ కడుపు నిండుకు తిండి, కంటి
నిండుకు నిద్ర ఒంటి నిండుకు వస్త్రము, యింటినిండుకు పిల్లలు పశుపక్ష్యాదు
లకు కూడా వుంటున్నాయి. మానవ జీవితము యొక్క పరమావధి యే
మి? మానవునిది తిని వూరికే కూర్చునే స్వభావము కాదు. తిని తిరుగుతాడు.
తిరిగి విషయాన్ని కనుక్కుంటాడు. ఏది మంచిదో దానిని అభివృద్ధి గావించు
కుంటాడు అభివృద్ధి గావించుకున్న మంచిని ఆచరిస్తాడు. ఆచరించిన మం
చిని పదిమందికి అందిస్తాడు. ఇదియే నిజమైన పరమావధి. మనము యీ
జగత్తునందు ప్రవేశించి చేప ఏవిధముగా జలములో సంచరించి అజలము
నందు మాలిన్యమును భక్షించి జలమును పవిత్రము గావించుచున్నదో అదే
విధముగనే విద్యార్థి యీ సమాజములో ప్రవేశించి సమాజమునందున్న మాలిన్య
మును తొలగింపజేసి మహోత్తరమైన ఆదర్శమును అభివృద్ధి పరచి, అభివృద్ధి పర
చిన ఆదర్శమును అనుభవించి, అనుభవించిన ఆనందమును పదిమందికి
పంచాలి.

నాయనా జీవితమనేది ఏకాకి జీవితము కాదు. ఇది ఒక సమా
జముతో కూడినటువంటిది. ఇది వ్యష్టి జీవితము కాకుండా సమిష్టి జీవితము
గా వుంటున్నది. సమాజమే లేక వ్యక్తియే లేదు. వ్యక్తి సుఖశాంతులన్నీ సమాజ
ములో ఇమిడి వుంటున్నది. కనుక సమాజము యొక్క క్షేమాన్ని మీరు కోరం
డి. లోకాస్సమస్తా సుఖినో భవంతు అందరూ సుఖంగా వుంటుండాలి.

126059106

అప్పుడు అందరి సుఖము లోనే మన సుఖము యిమిడి వుంటుంది. మన సు
ఖము ప్రత్యేకంగా నీటిపై వేసిన తైలపు బొట్టువలె ప్రత్యేకంగా వుండటం
కాదు. నీటితో చేరిన నీటివలె, పాలతో చేరిన పాలవలె మన జీవితము
సమాజముతో లీనము కావాలి. ఈ సత్యమునే బ్రహ్మచారులంతా గుర్తించవలె
నని పిప్పలాదుడు శిష్యులకంతా బోధిస్తూ వచ్చాడు.

కానీ యీ మానవత్వములో కష్టములకు గురికావాలి. బాధలు
సహించాలి. నిందలు నిష్ఠూరములు ఎదుర్కోవాలి. అప్పుడే నిజమైన సత్యము
నకు అర్థమవుతుంది. అప్పుడే ఉన్నత స్థాయిని మనము అందుకోగలము.
ఒక తోటమాలి తెల్లవారి మొదలు రాత్రివరకు తోటను కాపాడే నిమిత్తమై
చాలా దూరమునుండి ఒక మట్టి పాత్రలో నీరు తీసుకు వచ్చి ప్రతి మొక్కకు
పోసి దాన్ని పోషిస్తూ వస్తున్నాడు. ఈ విధంగా పోషిస్తూ పోషిస్తూ యజమాని
మన్ననలకు గురి అయ్యాడు. అందుకున్నాడు యీయొక్క గౌరవాన్ని. కాని ఒకనాడు
యింటియందు కలిగిన అశాంతిని పురస్కరించుకొని తాను అసంతృప్తితో
ఆ పాత్రను క్రిందపెట్టి తాను నిరుత్సాహముతో, కేవలము నిష్ప్రయోజనమైన
జీవితముగా భావిస్తూ వచ్చాడు. కాని యిది సరి కాదని ఎంత ప్రయత్నించినా
నిరాశను నిస్పృహను గురౌతూ వచ్చాడు. ఏమిటి నా జీవితము ? జీవితమంతా
యీ విధమైన సేవ యందే అంకితము కావలెనా నేను పుట్టినందుకు ఏమిటి
అనేకమంది సుఖశాంతులు అనుభవిస్తున్నారు. నేను అట్టి సుఖశాంతులకు
నోచుకోలేదా? నేను ఎంత దరిద్రుడను. నేను ఎంత పాపిని. అని తనలో
తాను చాలా నిందించుకుంటూ వచ్చాడు. ఈ నిందను పురస్కరించుకొని
ఆపాత్ర జవాబు యిస్తున్నదట.. ఓ తోటమాలీ! ఈ చిన్న అశాంతికే నీవు
యింత నిస్పృహ చెందటం మంచిది కాదు. కష్టే ఫలే. దీనికి నేనే ఆదర్శ
ము. నేను పూర్వము అందరి కాళ్ళ క్రింద తొక్కబడిన మట్టిని. కాని కుమ్మరి
నన్ను తీసుకు వచ్చి నీటిలో కలిపి కాళ్ళతో త్రొక్కి చక్రముపై వేసి త్రిప్పి కట్టె
తో కొట్టి నన్ను ఒక పాత్రగా చేసి, అగ్నిలో వేసి నన్ను బాగా కాల్చి కట్టకడపటి
కి అందరి మొట్టికాయలు నేను తింటూ వచ్చాను. ఇది సరియైనదా కాదా యని
ప్రతి ఒక్కడు నన్ను కొట్టి చూసుకోటమే. ఈ విధములైన కష్టములు నేను అ
నుభవించటం చేతనే యీనాడు మానవుని తలపై పొయి నిల్చుకున్నాను. ఈ
కష్టములకే నేను ఎదుర్కోకుండా వుండిన నేను వున్నత స్థాయికి చేరేదానవే
కాదు. కనుక ఏ ఉన్నత స్థాయికి చేరాలని ఆశిస్తున్నావో దానికి పూర్వము అక్షరక

126059107

మూలైన కష్టములకు, దుఃఖములకు, నష్టములకు గురికావలసి వస్తుంది. ఎదుర్కోవలసి వస్తుంది. న సుఖాత్ లభ్యతే సుఖం. సుఖము నుండి సుఖము మనకు రాదు. కష్టము నుండియే మనకు సుఖము ప్రాప్తిస్తుంది. ఈ కష్టము అనుభవించే నిమిత్తము కాయము మనకు వచ్చింది. ఈ కాయము సరియైన రీతిలో వుపయోగపెట్టినప్పుడే కష్టములు సహించే ధైర్యసాహసములు శక్తులు కూడను మనకు లభ్యమవుతాయి. మానవుని యందు లేని శక్తి మరి దేనియందు లేదు. ఇన్ని కష్టములు నేను యేరీతిగా సహించాలి అని బలహీనుడౌతాడు. బలహీనత రానక్కర లేదు. ఆ కష్టములను సహించే శక్తి కూడను మనయందు వున్నది. ఆ సహించే శక్తియే మనయందు లేకుండిన ఎన్ని కష్టముల్లో సహించుకొని మన జీవితమును గడుపుతూ వస్తున్నాము. ఇదియే దానికి ప్రత్యక్ష నిదర్శనము. కష్టమనుకుంటున్నాం. కాలము గడుపుతున్నాం. ఈ కాలము లోపలనే కష్టములను జయిస్తూ వస్తున్నాము. ఈ జయించే శక్తి మనయందే వుంటున్నది. కానీ వున్న శక్తి వుపయోగించుకోటం మనకు తెలియక పోవటం చేతనే కష్టములకు కృంగిపోతున్నాము. నిరంతరము ధైర్యంగా వుంటుండాలి. అదే పిల్లలకు చెప్పే four Fs.

Follow the Master

Face the devil

Fight to the end.

Finish the game.

ఇదే మన జీవితము. ప్రతి దానిని మనం ఎదుర్కోవాలి. కష్టమే కష్టమే అని కృంగి కృశించి పోతే కష్టము మరింత భారమై పోతుంది. కష్టాల సమయము లోపలనే మనము ధైర్యముగా ఎదుర్కోవాలి. ధైర్యము సర్వసాధకము. అనేక రకములైనవి జగత్తులో వెంటాడుతూ వుంటాయి. వాటికి ఏమాత్రము మనము వెరువరాదు. ధైర్యంతో ఎదుర్కోవాలి. ఈ ధైర్యమును పిప్పలాదుడు విద్యార్థులకు బోధిస్తూ వచ్చాడు.

విద్యార్థుల హృదయాలు సునితమైనవి. కాని విషయం తెలియక పోవటం చేత చికమకలు పడిపోతూ వుంటారు. ఈ confusion చేత వున్న fuse కూడా పోతుంది. depression బయలు దేరుతుంది. జీవితము నిరాశగా రూపొందుతుంది. ఇది మంచిది కాదు. దేనినైనా ధైర్యంతో ఎదుర్కోవాలి. ఆవిధమైన ధైర్య సాహసములు విద్యార్థులలో అభివృద్ధి కావాలి. సత్యాన్ని వదలక ప్రేమను విడువక

ధైర్యాన్ని త్యజించక చలించని మనస్సును భ్రమించని దృష్టిని అభివృద్ధి పరచుకోవాలి. ఈ విధమైన జీవితమును గడిపినప్పుడే కష్టపడితే ఈ కష్టమునకు తగిన ఫలితము పొందుతాము. ఏ వ్యక్తి కష్టపడకుండా సుఖాన్ని పొందలేడు.

పిలచి అడుగ చెఱకు పెట్టునా బెల్లంబు
పిప్పిగాట్టి రసము పిల్చకున్న

ఓ చెఱుకా ఓ చెరుకా అని నమస్కారము చేసి బెల్లము యిమ్మంటే యిస్తుందా? దాని పిల్చి పిప్పిచేసి దానిని నిప్పులో వేసి కాల్చి యింకా అనేక రకములైన సంస్కారములు చేయటంచేత చక్కెరగా రూపొందుతుంది. అయ్యో చెఱుకునెందుకు కష్టపెట్టాలని ఒక మూలపెట్టి చెఱుకులో బెల్లము వుంది చెఱుకులో బెల్లము వుంది అని ఆశిస్తుంటే చెఱుకు ఎండిపోయి చెఱకు బాలిపోతుంది. దానిలో వున్న మధుర రసము వ్యర్థమైపోతుంది. మన దేహము ఒక చెఱకువంటిది. మన యీ సంస్కారములే తగిన సాధన వంటిది. ఈ కష్టముల ద్వారా దివ్యత్వమనే రసము ఆవిర్భవిస్తుంది. ఈ రసో వైసః ఈ రసమే మన జీవితమునకు తగిన సహాయముగా వుంటుంది. ఇదే మన దివ్యమైన జీవితము. కనుక ప్రతి వ్యక్తి కష్టమునకు వెరువక దుఃఖమునకు లెక్క చేయక వచ్చిన వాటి నన్నింటిని ధైర్యముతో సాహసముతో ఎదుర్కొని సత్యమార్గమును పొందాలి. ఈ సత్యమును సరియైన రీతిలో మనము అనుభవించటానికి తగిన ప్రయత్నం చేయాలి.

ప్రపంచములో ప్రతి విషయాన్ని కూడను మనం విచారించి అనుభవించటానికి ప్రయత్నించటంలేదు. విచారించకుండా ఏదో అనుభవించటానికి ప్రయత్నిస్తున్నాం. అందువలనే భగవద్గీత కూడను జ్ఞాతుం, ద్రష్టుం ప్రవేష్టుం మూడు చెబుతూ వచ్చింది. జ్ఞాతుం విషయాన్ని మొట్టమొదట తెలుసుకోవాలి బాగా. అదియు నిజమైన జ్ఞానము. విషయాన్ని తెలుసుకోకుండా blind గా దానిలో ప్రవేశించరాదు. ఏది మనకు కావాలో అది ఎక్కడ లభిస్తుంది? ఎట్లా లభిస్తుంది? ఎవరి వద్ద లభిస్తుంది? అని విచారణ చెయ్యాలి. మనము యీ మామిడి పండ్ల కాలము లోపల చక్కని రసాలు వుంటుంటాయి. ఈ రసములు నేను తినాలని ఆశిస్తున్నాను. ఈ రసము ఎక్కడ చిక్కుతుంది? ఎప్పుడు చిక్కుతుంది? ఏవిధంగా చిక్కుతుంది? ఇది మామిడి పండ్ల కాలము. ఈ కాలమునందే యీ పండు లభిస్తుంది. ఈ పండు ఎక్కడ లభిస్తుంది? మార్కెట్టులో లభిస్తుంది. ఎట్లా లభిస్తుంది? డబ్బులు యిచ్చినప్పుడే మనకు లభిస్తుంది. కనుక మనము మార్కెట్టుకు పోవాలి. ఇవన్నీ విచారణ చేయటం జ్ఞాతుం మార్కెట్టుకుపోయి చూచినప్పుడు ద్రష్టుం. చూచినావు. చూచేటప్పటికి కొంతవర

కు మనకు తృప్తి కలిగింది. దానికి డబ్బులు యిచ్చి పొందాము. పొందిన దానిని
భుజించినాము, ప్రవేష్టుం. మొట్టమొదట జ్ఞాతుం, ద్రష్టుం, ప్రవేష్టుం యీ మూడు
జరిగినప్పుడే మనము ఆశించిన ఫలమును అనుభవించిన వారమవుతాము. కేవ
లము ఆశించినంత మాత్రమున యీ ఫలము మనము అనుభవించలేము. చూచి
నంత మాత్రమున యీ ఫలము మనము అనుభవించలేము. చూచిన దానిని పొందా
లి. పొందిన దానిని జీర్ణించుకోవాలి. అప్పుడే యిది తగిన తృప్తి నందిస్తుంది. కనుక
విద్యార్థులారా! ఏ విషయాన్ని మీరు తెలుసుకోవాలని అనుకున్నప్పటికి యీ విషయ
ము చక్కగా తెలిసిన వారి దగ్గరకు వెళ్ళి తెలుసుకోటానికి ప్రయత్నించాలి. మాకన్నీ
తెలుసు ఒకరి దగ్గరకు పోనక్కర లేదు అనే అహంకారమునకు అవకాశము యివ్వ
రాదు. ఈనాటి ప్రపంచములో తెలుసుకున్నది అల్పము. తెలియనిది అనంతము.
ఏ సైంటిస్టుగాని తెలుసుకొన్నది అల్పమే. తెలుసుకోవలసినదే అనంతముగా వుం
టున్నది. అనంతమైన విషయాన్ని తెలుసుకున్నప్పుడే మనము నిజమైన తృప్తిని
పొందగలము. దీనినే అవేర్‌నెస్. అవేర్‌నెస్ అంటే ఏమిటి? ఈనాటి విద్యా
ర్థులందరు తెలుసుకోటం అనుకుంటున్నారు. ఈ తెలుసుకోటం ఏమిటి? ఇదం
తా చేతిలో పట్టుకొని (కర్చీఫ్) యిదేమిటి అంటే ఏమిటి చెబుతారు. ఇది
ఫీస్ ఆఫ్ క్లాత్ అంటారు. ఇది తెలుసుకోటం కాదు. ఇది కొంత తెలుసుకోటం
మాత్రమే. దీన్ని పూర్తి విప్పితే కర్చీఫ్ అంటాము. పూర్ణముగా తెలుసుకోటమే
అవేర్‌నెస్. పరిపూర్ణ జ్ఞానమే అవేర్‌నెస్. అంతో యింతో తెలుసుకోటం కాదు.
ఈనాటి పదములను అన్నింటికి వుపయోగపెడుతున్నాము. ఎప్పుడు ఏ పదము ఎవ
రిచే ఏ విధంగా వినియోగించాలి అనే విషయము మనము గుర్తించుకోటం
లేదు. కనుక తెలుసుకోవాలని ఆశవుండినప్పుడు ఎవరిదగ్గర పోతే యీ విషయా
న్ని తెలుసుకోవచ్చు. దీనికి ఎవరు అధికారి అనే విషయము మనము గుర్తించాలి.
అప్పుడే దీనికి సరియైన రీతిలో అర్థము చేసుకోగలము.

ఈ ప్రశ్నోపనిషత్తు విద్యార్థులకు చాలా ప్రధానమైనది. ఈనాటి వి
ద్యార్థులలో ఆవిర్భవించే అన్ని విధములైన సందేహములను నివారణ గావిస్తుంది.
ఆనాటి విద్యార్థులు ఏ విధంగా వుండేవారు. వినయ విధేయతలను ప్రకటిస్తూ
చిత్త శుద్ధి కలిగి యింద్రియ నిగ్రహము చేత సర్వము త్యాగము చేసి ఏదాన్ని
తెలుసుకోవాలో దానినే లక్ష్యమునందుంచుకొనేవారు. ఈనాటి మన లక్ష్యము
ఎక్కడున్నాదంటే పరిపరి విధముల పరుగెత్తి పోతున్నది. మన లక్ష్యము తెల్లవారి
ఒకటి మధ్యాహ్నము మరొకటి, రాత్రి యింకొకటి. కాలము మారినా లక్ష్యము మార

కూడదు. ఇట్టి స్థిరమైన సంకల్పములను అభివృద్ధి పరచుకోవాలి. ఈనాటి విద్యార్థులు ఇంద్రియములను దాసులౌతున్నారు గాని ఇంద్రియములను మాస్టరు కావటం లేదు. విద్యార్థులారా! మీరు బ్రహ్మచారులు. యువకులు. మీరు masters అవుతారు. Master అనగా ఎవరు? ఇంద్రియములను అదుపులో పెట్టుకున్న వాడే. మనము ఇంద్రియములకు ఎప్పుడు దాసులైపోతామో అప్పుడే మనము mister అవుతాము. ఇంద్రియములకు దాసుడై master అని పేరు పెట్టుకోటం తగినది కాదు. కనుక ఈనాటి విద్యార్థులు ఇంద్రియములను అదుపులో పెట్టుకోవాలి. ఇంద్రియ లోలుడు కాకూడదు. స్థిరత్వమును మనము అభివృద్ధి పరచుకోవాలి. చలించే మనస్సు మనకు వుండకూడదు. ఆనాటి ఋషి పుత్రులు ఈ విధంగా దీర్ఘ తపస్సు ఆచరిస్తూ వచ్చారు. కానీ ఆనాటి పరిస్థితి ప్రభావములను పురస్కరించుకొని విద్యార్థుల యొక్క పట్టుదల ఆరకంగా వుండేది. వారు అంత devotion కూడను అర్పితము చేసేవారు. వారిలో discrimination అంత powerful గా వుండేది. కనుక devotion, discrimination, determination వుండటం చేత దివ్యత్వమును వారు పొందగలిగారు.

ఈనాటి devotion అంటా deep ocean. ఏమిటి ఎక్కడ వుంది ఈ devotion. కేవలము devotion అంటే జపము చేయటము ధ్యానము చేయటము కాదు. మన యొక్క ఆశయాల నిమిత్తమై జీవితాన్ని త్యాగము చేయాలి. ఇదే నిజమైన devotion. మనము చేసే ప్రతి పనిపై శ్రద్ధను పూనాలి. ఈ కార్యము జరిగేంతవరకు మనము యేమాత్రము చలించరాదు. అదే నిజమైన పట్టుదల. అదే duty is God. work is worship. నీవు చేయదలచిన దానిని నీవు sincere గా నీవు చేస్తూవుంటే నీవు devotion గా భావించాలి. ఇంక discrimination. మన discrimination ఎట్లా చేస్తున్నాం. మన అవసరాన్ని బట్టి discrimination చేస్తున్నాం. మన అనుకూలమును బట్టి discrimination చేస్తున్నాం. మన సమయాన్ని బట్టి discrimination చేస్తున్నాం. మన సమర్థతను బట్టి discrimination చేస్తున్నాం.. తనది దోషమైనా సమర్థించుకునే నిమిత్తమై discrimination చేస్తున్నాం. ఇది సరియైనది కాదు. ఇది కేవలము selfish discrimination. కేవలము individual discrimination. fundamental discrimination కావాలి. నాకు, నీకు వారికి ఎవరికైనా ఏకే సత్యము సత్యముగానే వుంటుండాలి. discrimination ఎవరు చేసినా ఇది రైటు అనేదిగా జవాబు రావాలి. కానీ ఈనాటి discrimination అట్లా రావటం లేదు. తనదాన్ని తాను సమర్థించు

కునే నిమిత్తమై discrimination చేస్తాడు. ఇది విద్యార్థులలో చాలా విరుద్ధమైన మార్గము. కనుక మనము సహజ discrimination కావాలి. ఈ విధమైన discrimination చేసినప్పుడే నీవు అన్నింటికిని అధికారి కాగలవు. లేకపోతే కొన్ని శిక్షలకు గురికావలసి వస్తుంది. Individual freedom ఒకటి fundamental law మరొకటి. Individual freedom ఏరీతిగా వుంటుంది నీవు ఒక కర్రను తీసుకొని చక్కగా కసరత్తు చేయాలని ఆశిస్తావు. అట్లా చేయాలనుకుంటే నీ కాంపౌండులో నీవు చేసుకో, నీ టెర్రేసుపై నీవు చేసుకో; నీ రూంల్లో ఎక్కడైనా చేసుకో తప్పు లేదు. ఇది Individual freedom. కాని ఆ పెద్ద కర్ర తీసుకువచ్చి పబ్లిక్ రోడ్డులో తిప్పుతూ కూర్చుంటే Fundamental law కు విరుద్ధమవుతుంది. అప్పుడు పోలీసులు వచ్చి నిన్ను అరెస్టు చేస్తారు. నీ freedom నీకు ఎంత అవసరమో, ఎంత ప్రధానమో ఎదుటి వాని freedom వానికంత ప్రధానము. నీ freedom ఎదుటి వాని freedom కు విరుద్ధము కాకుండా వుండే విధంగా అనుభవించాలి. అంతగాని నేను కర్రను తిప్పుతున్నానంటే నీ కర్రను తప్పించుకు తిరిగేటువంటిది ఆ రోడ్డులో ప్రయాణము చేసే బాటసారికి వుంటుంది. వాని freedom కు నీవు అడ్డు తగులుతున్నావు. కాబట్టి ఇది freedom కాదు.

The end of wisdom is freedom.
The end of culture is perfection
The end of knowledge is Love.

ఈనాటి విద్యార్థులలోపల బలహీనత ప్రేమగా మారుతున్నది. కాదు కాదు. అది పవిత్రమైన దీక్షతో కూడినదిగా వుంటున్నది. ఆ energy ని మనము ఏనాడు కోల్పోతున్నామో అప్పుడే మనలో allergy ప్రారంభమవుతుంది. కనుక allergy కి మనము అవకాశము ఇవ్వకూడదు. energy ని పోషించుకోవాలి. ఇదే మన యొక్క మానసిక సంబంధమైన శక్తి. ఆ మానసిక శక్తి చలించకుండా మనము కాపాడుకోవాలి. ఇలాంటి ప్రబోధలు పిల్లలాడుడు విద్యార్థులకు బోధిస్తూ వచ్చాడు. విద్యార్థులు భావి భారతోద్ధారకులు. భవిష్యత్తులో వీరే జగత్తును పరిపాలన చేసే అధికారులు. అలాంటి అధికారులు కావలసిన విద్యార్థులు ఎంతటి శక్తి సామర్థ్యములు సాధించాలి. కేవలము అట్లు కాకుండా right, right అని fight చేస్తున్నారు. కాని what about responsibility. జీవితములో rights and responsibilities రెండూ కూడను రెండు wheels. రెండు wings. విద్యార్థులు right కోసమే fight చేయకూడదు. Responsibility కూడా చూడాలి. మన

బాధ్యతలు మనం గ్రహించాలి. మనము విద్యార్థులుగా వున్నాము. తల్లిదండ్రుల బాధ్యత, సమాజము యొక్క బాధ్యత, దేశము యొక్క బాధ్యత, యీ జీవితము యొక్క బాధ్యతన్నింటిని మనము వహించాలి. యీ విధమైన responsibility మనము వహించినప్పుడే సహజంగా మనకు right ప్రాప్తిస్తుంది. కనుక విద్యార్థులు మొట్టమొదట గుర్తించుకోవలసినది responsibility. Responsibility వహిస్తే ఆటోమేటిక్‌గా rights మనకు ప్రాప్తిస్తుంది. Responsibilityని మనము వదలిపెట్టినప్పుడు right యేమాత్రము రాదు. కనుక విద్యార్థులారా! మన జీవితములో జీవిత పరమావధి గుర్తించటానికి యీ ఆరుమంది శిష్యులు ఆరు ప్రశ్నలు వేస్తూ వచ్చారు. ఒక్కొక్క ప్రశ్నకు పిప్పలాదుడు చక్కని సమాధానము యిస్తాడు.

ఈ సమాధానములు యీ కలి భావాలు వుండే యీ విద్యార్థులయందు ఎంతైనా అవసరము. ఎందుకంటే కలి ప్రభావమునకు గురై పోతున్నారు విద్యార్థులు. దేశకాల పరిస్థితుల ప్రభావాన్ని అనుసరిస్తున్నారు. తమ యొక్క హృదయ సంశుద్ధిని లేశమాత్రము విచారించటం లేదు. నిరంతరము బహిర్ముఖమైన దృష్టి మనము ప్రసరింప చేసుకుంటున్నాము. అంతర్ దృష్టిని కూడను ప్రసరింప చేసుకోవాలి. అంతర్ దృష్టి ప్రభావమే బహిర్ దృష్టిగా మారిపోతుంది. అదే reflection of the inner being. Reflection of the inner being కావాలి. అప్పుడే మన balance సరిగా వుంటుంది. విద్యార్థులకు తెలివితేటలు అధికంగా వుంటున్నాయి కాని ఆ తెలివితేటలు సరిగా సక్రమంగా పెంచుకోటం లేదు. వాటిని సక్రమమైన రీతిలో skill చేయటం లేదు. ఆ తెలివితేటలను kill చేస్తున్నారు. kill చేయటం వలనే balance తప్పిపోతోంది. కనుక మొట్టమొదట balance ను సరియైన రీతిలో పెట్టుకోవాలి. దీనికి అంతర్జ్ఞానమును మనము అభివృద్ధి పరచుకోవాలి. ఇది ఒక చెట్టు. చూడండి. ఈ చెట్టు కాయలు కాసింది. దీని నీడ యిక్కడ వుంటుండాది. ఈ నీడను మాత్రమే మనము ఎక్కుతూ పోతే నీడ ఫలములే మనకు చిక్కుతాయి. కాని యదార్థమైన ఫలము మనకు లభ్యము కాదు. ఇది నిజమైనది. ఇది reality. అది shadow. ఈనాడు మనము shadow ని మాత్రమే అనుభవిస్తున్నాము. shadow ని అనుభవించటం వలన shadow ఫలమే మనకు లభ్యమవుతున్నది. కాని real tree ని ఎక్కుతూ పోతే shadow ను మనము ఎక్కుతాం. Shadow ఫలము shadow కి చిక్కుతుంది. Reality ఫలము reality కి చిక్కుతుంది. బింబమునకు బింబము లభిస్తుంది. ప్రతిబింబమునకు ప్రతిబింబము లభిస్తుంది. ఏదానిని మనము అనుసరిస్తే దానినే మనము

అనుభవించిన వారము వలెనే దానిని మనము అనుభవించాలి. మన హృదయమును మనము అనుసరించాలి. దానిని మనము అనుసరించినప్పుడే సరియైన స్థితిని పొందుతాము.

విద్యార్థులారా! ఈనాడు లోకమునకు యిలాంటి విద్యార్థులు ఎంతైనా అవసరము. విద్యార్థులు చాలా మంచివారే. విద్యార్థులు సుగుణగణములు కలిగినవారే. కాని వారిని కొంత వరకు అనుసరింపచేసే వారిలో వుంటున్నాయి దోషాలు. బయట వాతావరణము చాలా మాలిన్యముగా వుంటున్నది. ఎంత మాలిన్యముగా వున్నప్పటికి మీ హృదయములు పరిశుద్ధంగా వుంటే ఎటువంటి దాంట్లోనైనా మనము ప్రవేశించి విజయాన్ని సాధించవచ్చు. ఆ విశ్వాసమును పెట్టుకోవాలి. మొట్టమొదట self-confidence, ఆ self confidence మన life యొక్క పునాది. ఈ self-confidence అనే పునాది చక్కగా వుంటున్నప్పుడే self satisfaction. అదే మనము గోడలుగా కట్టుకోవచ్చు. ఈ self satisfaction అనే గోడలు భద్రముగా వుంటే self sacrifice అనే roofను వేసుకోవచ్చు. self sacrifice అనే roofను వేసినప్పుడే self realisation మనము అనుభవించవచ్చు. కనుకనే self confidence self satisfaction, self sacrifice, self realisation. వీటన్నింటికి ముందు self అని వుంది. ఈ self ఎవరు? దీనిని మొట్టమొదట గుర్తించాలి. self లేక self confidence ఎక్కడనుంచి వస్తుంది. self లేక satisfaction ఎక్కడ నుండి వస్తుంది? self లేక sacrifice ఏమి చేస్తావు? self లేక realisation ఏమి చేస్తావు. ఈ అన్నింటికి self ప్రధానము. ఆ self అనేది ఏమిటి? అదే నిజమైన ఆత్మ తత్వము. ఇవన్నీ కేవలము కొన్ని వస్త్రముల వంటివి. ఇవంతా ఆధేయములు self ఆధారము. self ప్రాణము. ఇవన్నీ కూడను ప్రాణి. ప్రాణమునుండే ప్రాణి లభ్యమవుతున్నది. కనుక మొట్టమొదట self సరియైన రీతిలో పెట్టుకోవాలి. self ఎప్పుడూ self గానే వుంటుండాలి. ఏవిధమైన మార్గములో కూడను దానిని మార్పుచెందనీయకూడదు. selfish అని వస్తే చాలా చెడిపోతుంది. కనుకనే self is fish is better than selfish. మనము selfish కాకూడదు. self is love lessness. love is selflessness. కనుక ఈ self అనేది పవిత్రమైన దాంట్లో ప్రవేశపెట్టాలి. ఇదే పిప్పలాదుడు బోధించినది. self మొట్టమొదట ఆత్మ స్వభావముగా పెట్టుకోవాలి. నేను రామయ్యను, నేను కృష్ణయ్యను, నేను రంగయ్యను ఈ విధంగా చేసుకోకూడదు. ఇవి పెట్టిన పేర్లు పుట్టిన దేహాలు. పుట్టిన దేహానికి పెట్టిన పేర్లు. ఆత్మ పుట్టలేదు పెట్టలేదు. పుట్టి పెట్టలేని దివ్యత్వానికి అదే నిజమైన self గా మనము విచారించవచ్చు.

126059114

విద్యార్థులారా! self అంటే ఆత్మభావమే. పిల్లలను అనేక పర్యాయములు చెప్పాను. రెండు రకములైన selfలు వున్నాయి. ఏమిటా selfలు one letter self ఒకటి I.. eye. three letters ఒకటి eye-body. one letter I-ఆత్మ. ఈ I ఏకాక్షరం. ఏకం సత్ విప్రాః బహుధా వదంతి. అదే నిజమైన ఆత్మతత్త్వము. ఇక్కడ I కి one కు వ్యత్యాసము లేదు. సంఖ్యాశాస్త్రములో చూసి one అంటాము. అక్షరములలో I అంటాము. సంఖ్యాశాస్త్రములో అనేకంగా పెరిగి పోతుంది. తరిగి పోతుంది. 1+1+1+1 = 4. అయింది. I+I+I+... కోటి Iలు పెట్టి ఒక I మిగులుతుంది. ఇది పెరగదు తరగదు. I+I+I+... యీవిధంగా పోతుంటే అందరు కూడను I ఒక్కటిగానే అయిపోతుంది. కనుక అట్టి I ఆత్మతత్త్వమే. ఈ జనములో వుంటాడు రామయ్య ఎవరు? I అని చేయి ఎత్తుతాడు. కృష్ణయ్య ఎవరు? I అని చేయి ఎత్తుతాడు. రామమ్మ ఎవరు అంటే I అని చేయి ఎత్తుతుంది. కృష్ణమ్మ ఎవరు అంటే I అని చేయి ఎత్తుతుంది. కాని రామమ్మ, కృష్ణమ్మ ప్రత్యేకమైన రూప నామములే. రామయ్య కృష్ణయ్య ప్రత్యేకమైన రూప నామములే. నా ప్రశ్నకు I, I అని అందరి నుండి సమానమైన answer వచ్చింది కనుక I is every where. అదే నిజమైన ఆత్మ. అట్టి స్వభావము, విశ్వాసము మానవులకు అభివృద్ధి కావాలి. ఈనాడు అట్టి స్వభావము లేదు. దేహమును పురస్కరించుకొని, రూపమును పురస్కరించుకొని I. I am so and so. అని చెప్పుకుంటున్నాము. కాదు. కాదు. ఇది ఎంతకాలము వుండేటువంటిది. ఈ రూపనామములన్ని కేవలము నీటి బుడగల వంటివి. కాని మారనటువంటి శాశ్వతముగా వుండేది I ఆత్మనే. దీనిని ఆధారము చేసుకొని దేహ మనస్సు ఇంద్రియముల చేత మన కర్తవ్యమును నిర్వర్తించుకోవాలి. విద్యార్థులారా! యీ విధమైన సమత్వమైన దివ్యత్వమును అభివృద్ధి పరచుకోవాలి. అందరి సుఖము మనము కోరాలి. మనసుఖము అందరి సుఖముయందే చేరి వుంటున్నది. మన సుఖము ప్రత్యేకంగా లేదు. తినటం ప్రత్యేకంగా తినవచ్చు. కాని ఆశించటము అందరి ఆనందాన్ని ఆశించాలి. ఇలాంటి విశాలభావము విద్యార్థులలో అభివృద్ధి కావాలి. ఇట్టి విశాలభావములను చక్కగా వివరింపచేయుటానికి, వినడానికి, విశాల పరచటానికి యింకా చక్కని ఆదర్శములంతా యీ ప్రశ్నోపనిషత్తులో వుంటున్నాయి.

రేపటి నుండి ఆ విషయములు, నూతన విషయములు, వుజ్జ్వల భావాలు, గొప్ప అనుభూతిని అందించే విషయములు మనము ముచ్చటించుకుందాం. ఈనాడు యింకొక కార్యక్రమము వుంటుండాది. ఈనాడు ఆదివారము సెలవుదినము., విద్యార్థులందరు

social work చేశారు. పేరు social work గాని నా దృష్టిలో show work గా మారిపో
యింది. ఒక్క విద్యార్థి అయినా సరిగా పని చేయలేదు. చెట్లక్రింద కూర్చొని గుంపులు
గుంపులుగా మాట్లాడుకోటం, ఈనాటి కలికాలములో social work అదే విధంగా
వుంటున్నది. అట్లా మనము చేయకూడదు. ఏపని చేస్తున్నా తనకోసం తాను చేస్తు
న్నట్లుగా విశ్వసించాలి. నేను తృప్తిగా చేస్తున్నానా లేదా నీ conscious నీకు సరైన
జవాబు యివ్వాలి. చాలా మంది పిల్లలు room లో కూర్చొని ఒక్కొక్క గరిక పోచ
తీయటం యిదా social work. కాదు. కాదు. మన ఆరోగ్యమునకూ ఆనంద
మనసు అనుకూలమునకు సమన్వయమైన సాధనలు మనము చెయ్యాలి. మన
చుట్టూ పరిసరముల ప్రాంతమంతా పరిశుద్ధముగా వుండాలి. ఈ పరిశుద్ధము
గా వుండటానికి పరిశుద్ధం చేసుకోవాలి. ఇది social work. మనకోసం కాదు
జనుల కోసం. సమాజం కోసం. ప్రజల కోసం. ప్రజలకు అనుకూలపడే సేవ చే
యి. ప్రజలకు ఆరోగ్యము నందించే సేవ చేయాలి. ప్రజలకు ఆదర్శవంతమైన
సేవ చెయ్యాలి. ఆడపిల్లలు బాగా చేశారు. మగపిల్లలు అంత బాగా చేయలేదు.
కేవలము show చేస్తున్నట్టుగా చేస్తూ వచ్చారు. అట్లా చేయకూడదు బంగారూ
హృదయ పూర్వకంగా మన conscious కు మనకు తృప్తిగా వుండాలి. ఎవరు ఏమ
నుకుంటారో అనే భయాన్ని విసర్జించాలి. మనము మనను చిన్నతనం చేసుకుంటు
న్నాము. మనలో వుండిన మురికినంతా మనము తీసుకు ఉన్నాము. ఎవరో ఏమను
కుంటారని మనము మురికినంతా అట్లా పెట్టుకుంటామా? కాదు. లోకము ఏమను
కున్నాసరే నేను చేసేది మంచి పని. ఆ ధైర్యము మనలో రావాలి. ఆ విశ్వాసము మనలో
రావాలి. యువకులలో యీ విశ్వాసము యీనాడు సన్నగిల్లింది.

ఏ సేవ చేసినా మనస్ఫూర్తిగా చేయాలి. అప్పుడే అది తగిన ఫలి
తాన్నిస్తుంది. అలసిపోయారు కనుక యీనాడు సంగీత కార్యక్రమములో పాల్గొని
రేపటి నుండి మీ హృదయములు నిర్మలమైన స్థితిలో వుంచుకొని ఇప్పటి విషయాలు
హృదయాల లోపల రికార్డు చేసుకోవాలి. కేవలము టేపురికార్డు చేసుకోటం వల్ల
ప్రయోజనము లేదు. టేపురికార్డు అయితే టేపు రికార్డులోనే వుంటాయి. రికార్డు
యిక్కడ కావాలి (హృదయము చూపెడుతూ). అప్పుడే యిది ఒక నెగటివ్ మాదిరి
వుంటుంది. ఈ నెగటివ్ మన దగ్గర వుంటుంటే ఎప్పుడైనా, ఏ కాలములోనైనా, ఏ
స్థానము లోనైనా దాన్ని ప్రింటు చేసుకోవచ్చు. టేపు రికార్డు చేసుకుంటే యిది
కేవలము పోలరాయిడ్ పిక్చరు మాదిరి వుంటుంది. ప్రయోజనము కాదు.
విద్యార్థులారా! ఈ పెద్దలంతా వచ్చి బోధించే విషయాలు అనుభవజ్ఞులంతా

ఇచ్చే ఆదేశాలు మా హృదయంలో నింపుకోవాలి. అట్లా నింపుతున్నప్పుడే మన జీవితములో అవసరమైనప్పుడు దాన్ని వినియోగించుకోవచ్చు. వినియోగించుకొని మన అవసరాలంతా తీర్చుకోవచ్చు. ఆనందాన్ని అందుకోవచ్చు. కష్టమును ఎదుర్కోవచ్చును. ధైర్యంగా సాధించవచ్చును. ఈ విధమైన జీవితాన్ని మనము మున్ముందు అభివృద్ధి గావించుకున్నప్పుడే భారత దేశము ఎంతో వున్నత స్థితికి రాగలదు. అన్ని దేశముల కంటె భారత దేశము చాలా పవిత్రమైనది. అన్ని దేశములు పవిత్రమే. కాని ఇది త్యాగ భూమి, యోగ భూమి, కర్మ భూమి. ఈనాడు దురదృష్ట వశాత్తూ ఇతరులను మనము అనుసరించి దీనిని కూడను భోగ భూమిగా మార్చాలని ప్రయత్నిస్తున్నారు. మనకు భోగ ముక్కర లేదు. త్యాగమే అవసరము కర్మనే అవసరము. కర్మనే ఆధారము. కర్మను బంధని మనుష్య లోకే. ఈ మనుష్య లోకమంతా కర్మచేత కట్టబడి వుంది. కాబట్టి మనము కర్మ జీవులు కావాలి. కర్మవీరులు కావాలి. కర్మ ఫల త్యాగులు కావాలి. ఆ విధమైన రీతిలో మీరు మున్ముందు దేశానికి తగిన రీతిలో ఆదర్శమునందిస్తారని నేను ఆశిస్తూ ఆశీర్వదిస్తూ నా ప్రసంగాన్ని విరమిస్తున్నాను.